W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

18-8-2025





# ఈనాటి ఈ బంధం ఆనాటి అనుబంధం

06

ఖమ్మం నగరంలో ఆదివారం స్నేహబంధానికి అద్దం పట్టిన అద్భుతమైన క్షణాలు ఆవిష్కృతమయ్యాయి. సిటీ సెంట్రల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఒక వివాహ వేడుక కేవలం కుటుంబాల మధ్య జరిగే శుభకార్యం మాత్రమే కాకుండా, మిత్రత్వం అనే అమూల్యమైన బంధానికి సాక్ష్యంగా నిలిచింది.



02

## ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

మండల పరిధి పడమట నర్సాపురం లోని రైతు వేదికలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మండ లంలోని ఆరు గ్రామాలకు చెందిన 175 మంది ఇందిరమ్మ ఇంటి మం జూరి పత్రాలను ఆదివారం అందజే శారు. అదే విధంగా పదిమంది లబ్ధి దారులకు ముఖ్య మంత్రి సహా య. నిధి చెక్కులను పంపిణీ చేశారు.



04

## బోనాలు మీకు.. బోగభాగ్యాలు మాకు

బోనాలు మీకు సమర్పిస్తాం.. బోగభాగ్యాలు మాకు ఇవ్వు తల్లీ..'అంటూ మొక్కులు చెల్లించుకున్నారు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీవాసులు. శ్రావణమాసం సందర్భంగా ఆదివారం ఎస్సీ కాలనీవాసులు గ్రామదేవత ముత్యాలమ్మకు బోనాల వేడుకలు నిర్వహించారు. ఇళ్ల నుంచి మహిళలు బోనాలు ఎత్తుకొని గ్రామ శివారు లోని ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్దకు డీజేలు, దప్పుచప్పుళ్లు, ఆటపాటలతో చేరుకున్నారు.

# శీనన్న వచ్చినాడు వెలుగులు తెచ్చినాడు

- బోనాలు.. పండుగల హెూరు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరుతో వెల్లివిరిసిన సంతోషం

శ్రీనన్న వచ్చినాడు.. వెలుగులు తెచ్చినాడని అక్కడి ప్రజలు సంతోషంగా కలివిడిగా పండుగలు జరుపుకున్నారు. ప్రారంభోత్సవాలు చేసుకున్నారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం గూడెం గ్రామంలో ప్రజలు ఆదివారం శ్రావణమాసం సందర్భంగా ముత్యాలమ్మ బోనాల జాతర కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, యువతులు, చిన్నారులు, బోనాలతో గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించి, ముత్యాలమ్మ దేవాలయం చేరుకొని ముత్యాలమ్మకు బోనాలను సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. డీజే, డప్పు సప్పుళ్ళతో డ్యాన్స్ లతో మహిళలు బోనాల జాతర నిర్వహించారు. ఈ బోనాల జాతరలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని, అమ్మవారికి పూజలు చేశారు. మహిళలను అప్యాయంగా పలకరించిన మంత్రి పొంగులేటి గ్రామ ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం ముత్యాలమ్మ దేవాలయం వద్ద పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలందరు ఈ ఏడాది సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు మంచిగా పండాలని ముత్యాలమ్మ దేవతను ఆయన వేడుకున్నారు. ప్రజలందరికి ముత్యాలమ్మ జాతర శుభాకాంక్షలు తెలిపారు.

కూసుమంచి, మహా



03

## నవ దంపతులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం నాయకన్ గూడెం, మల్లెపల్లి గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పర్యటించారు. వివాహ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొంగులేటి కొత్తగా పెళ్ళి చేసుకున్న నవ దంపతులను ఆశీర్వదించారు. జాతీయ రహదారి పై నూతనంగా ఏర్పాటు చేసిన హెూటల్‌ను మంత్రి పర్యటించారు. గ్రామానికి వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి గ్రామస్థులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.

02
FOLLOW: @ANNTELUGU
18-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## శుభకార్యాలకు హాజరైన మండల నాయకులు



**మధిర మహా:** మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో జరిగిన కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి నరసింహారావు – ఆదిలక్ష్మి దంపతులకు కుమారుడు చందు కిరణ్ – నందిని వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు పోచేపల్లి శంకర్రావు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచేపల్లి సురేష్, చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ, బిసి సెల్ మండల ఉపాధ్యక్షులు బండారు ఏడుకొండలు, సొసైటీ డైరెక్టర్ పత్తేపరపు సంగయ్య గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## దెందుకూరులో రేషన్ కార్డులు పంపిణీ



**మధిర మహా:** మధిర మండలందెందుకూరు గ్రామంలో గ్రామ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ అధ్యక్షతన రేషన్ కార్డులు మరియు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటం ఉన్న గోడ గడియారాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ నిరంతరాయంగా జరుగుతుందని అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అండగా ఉండాలని రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి అందరు మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖపుట్లరాంబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐతం ప్రసాద్ యడ్డపల్లి సంగ య్య యడ్డపల్లి వీరయ్య కపిల్ వాయికృష్ణ పమిడి కృష్ణ పగిడిపల్లి సంజీవరావు చల్ల రామారావు బాజా నరసింహారావు చల్ల శ్రీనివాసరావు . బిట్టు రామారావు మరియు పగిడిపల్లి కిషోర్ కిలారి వెంకటేశ్వరరావు షేక్ హుస్సేన్ పమిడి సూరయ్య ముప్పసాని లక్ష్మణరావు మగినం అప్పారావు దొంగర శ్రీనివాసరావు మరియు తదితరులు పాల్గొన్నారు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జూకూరి



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామానికి ఈర్ల ఉపేందర్ లక్ష్మీదేవి వివాహ రిసెప్షన్ డివి రాయల్ ఫంక్షన్ హాల్ మణుగూరులో నిర్వహించిన ఈ వేడుక కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను కూసుమంచి మండలం మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గట్టుసింగారం మాజీ సర్పంచ్ పరుశురాం, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కందునూరు ఏడుకొండలు, కందునూరి లక్ష్మీనారాయణ, మాజీ వైస్ సర్పంచ్ సంద్ర ఉపేందర్, బాదం శెట్టి శ్రీనివాస్, గణేష్, సంద్ర ఉపేందర్, కందునూరి మల్లేష్ రావు వేముల వీరబాబు కందునూరి వాసు ఏర్ల కొండయ్య వల్లపు వెంకటేశ్వర్లు కుంచాల శ్రీను ఈర్ల నరేష్ గుంజి ఆంజనేయులు ఈ ర్ల వీరబాబు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

## ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరి పత్రాలు



**జూలూరుపాడు, ఆగస్టు 17, (మహా):** మండల పరిధి పడమట నర్సాపురంలోని రైతు వేదికలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మండలంలోని ఆరు గ్రామాలకు చెందిన 175 మంది ఇందిరమ్మ ఇంటి మంజూరి పత్రాలను ఆదివారం అందజేశారు. అదే విధంగా పదిమంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మండలాన్ని నా సొంత మండలం గా భావిస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు, అన్ని విధాల అభివృద్ధి బాటలో నడిపిస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు లేళ్ళ వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, ఉపాధ్యక్షుడు లచ్చు నాయక్, మహిళా అధ్యక్షురాలు ప్రియాంక, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు రామకృష్ణ, రామిసెట్టి రాంబాబు, మండల అధికారులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన పాలేరు జలాశయం అలుగు ఉధృతి



**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం పాలేరు జలాశయంకు వరద ఉధృతి క్రమేపి తగ్గుతూ వస్తోంది. రెండు రోజుల క్రితం ఎగువున కురిసిన భారీ వర్షాలకు పాలేరు జలాశయంకు వరద పోటెత్తింది. దీంతో జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 23అడుగులు కాగా 24.5 అడుగులకు చేరడంతో జలాశయం అలుగు పొంగిపోర్లింది. వరద ఉధృతితో అధికారులు అప్రమత్తమయ్యారు. అయితే శనివారం సాయంత్రం నుంచి వర్షం ఆగిపోవడంతో వరదలు తగ్గుముఖం పట్టాయి. దీంతో పాలేరు జలాశయంకు వరద క్రమేపి తగ్గుతూ ఆదివారం సాయంత్రం 6గంటల సమయానికి అలుగు స్వల్పంగా పారుతుంది. 5వేల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో ద్వారా వస్తుండగా 6వేల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. అలుగు పారుతున్న రెండురోజుల పాటు పర్యాటకులు వందలాది మంది అలుగు వద్దకు వచ్చి తిలకించి సందడి చేశారు.

## సెల్ఫీలు దిగితే కఠిన చర్యలు

**ఎస్సై నాగరాజు...**



పాలేరు జలాశయం అలుగు ప్రాంతంలో సెల్ఫీలు దిగిన ప్రకృతి ప్రేమికులు పోలీసులు చెదర గొట్టారు. ప్రమాదకరంగా అలుగు పారడంతో రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి గత కొన్ని రోజుల క్రిందట సోషల్ మీడియాలో సెల్ఫీలు నిషేధించినట్లు ప్రచారం చేసినప్పటికిని ప్రకృతి ప్రేమికులు కొందరు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ సెల్ఫీలు దిగగా సమాచారం అందు కున్న కూసుమంచి ఎస్సై నాగరాజు తన సిబ్బందిని అక్కడకు పంపించి వారిని సెల్ఫీలు దిగకుండా అక్కడి నుంచి పంపివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరోసారి ఇలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అందరూ సమానమేనని పోలీస్ శాఖ తరపున హెచ్చరించారు. ఇప్పుడు కొంత వరద ఉధృతి తగ్గడంతో పాటు పోలీసుల ఆంక్షలు పెట్టడంతో పర్యాటకుల తాకిడి తగ్గింది.

## బోనమెత్తిన రావినూతల మహిళలు

**బోనకల్ మహా:** శ్రావణ మాసం సందర్భంగా పల్లెల్లో బోనాల సందడి మొదలైంది. గ్రామాల్లో పండుగ వాతావరణం ఉట్టిపడుతోంది. రావినూతల గ్రామంలో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు భారీగా క్యూ కడుతూ ఎంతో శ్రద్ధ అసక్తుల్లతో బొడ్రాయి దేవత, ముత్యాలమ్మ గుడికి బోనాలతో చేరుకున్నారు.అనంతరం పూనకాలు, డప్పుచప్పుళ్ల నడుమ మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకు వెళ్లి ప్రదక్షిణలు చేశారు. అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ఉదయం అమ్మవారికి మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికొండ రామక్రిష్ణ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు. వట్టికొండ రామక్రిష్ణ సతీ సమేతంగా నైవేద్యం సమర్పించి సల్లంగా చూడాలని, పంటలు బాగా పండాలని వేడుకున్నారు. ప్రజలందరికి ముత్యాలమ్మ జాతర శుభాకాంక్షలు తెలిపారు



## భారాస సీనియర్ నేతను పరామర్శించిన రేగా

**అశ్వాపురం, మహా:** మండలంలోని మొండికుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జాలే రామకృష్ణారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు కాగా విషయం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 'బారాస ' పార్టీ అధ్యక్షుడు పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఈరోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు – ఆయన ఆరోగ్య సమాచారం తెసుకున్నారు.

## ప్రతీ పంచాయతీలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందే



**నేలకొండపల్లి, ఆగస్టు 17 మహా:** ప్రతీ పంచాయతీలలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు సూచించారు. మండలం లోని మంగాపురంతండా లో వివిధ పార్టీల నుంచి పలు కుటుంబాలు ఆదివారం కాంగ్రెస్ లో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ విజయం సాధించాలని అందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. అభివృద్ధి ని చూసి పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీ మండలం తిరుగులేని శక్తి గా నిలిచిందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు రాష్ట్రంలోనే పాలేరు – ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీలో చేరిన వారికి మంత్రి శ్రీనివాసరెడ్డి అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కోడాలి గోవిందరావు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ చైర్మన్ బాలాజీ, సీత్యా, గోబ్రియా, తేజావత్ కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, గుండా బ్రహ్మం, చిన్నంశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
18-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# శీనన్న వచ్చినాడు వెలుగులు తెచ్చినాడు



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం నాయకనగూడెం గ్రామంలో ప్రజలు ఆదివారం శ్రావణ మాసం సందర్భంగా ముత్యాలమ్మ బోనాల జాతర కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, యువతులు, చిన్నారులు, బోనాలతో గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించి, ముత్యాలమ్మ దేవాలయం చేరుకొని ముత్యాలమ్మకు బోనాలను సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. డీజే, డప్పు సప్పుళ్ళతో డ్యాన్స్ లతో మహిళలు బోనాల జాతర నిర్వహించారు. ఈ బోనాల జాతరలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని, అమ్మవారికి పూజలు చేశారు. మహిళలను అప్యాయంగా పలకరించిన మంత్రి పొంగులేటి గ్రామ ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం ముత్యాలమ్మ దేవాలయం వద్ద పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలందరు ఈ ఏడాది సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు మంచిగా పండాలని ముత్యాలమ్మ దేవతను ఆయన వేడుకున్నారు.







## పంట నీట మునిగాయి నీటిని తొలిగించండి

**నేలకొండపల్లి, ఆగస్టు 17 మహా:** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం మండలం లో పర్యటించారు. కోరట్లగూడెం లో ఇళ్ల పై ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను తొలిగించేందుకు కృషి చేసిన మంత్రి శ్రీనివాసరెడ్డిని ధన్యావాదాలు తెలిపారు. గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం రాజేశ్వరపురం చెరువు ఆయకట్టు కింద వరదకు వరి పంటలు నీట మునిగాయి. వెంటనే నీటిని తొలిగించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రికి గ్రామానికి చెందిన రైతులు వినతి పత్రం అందించారు. స్పందించిన మంత్రి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. నేలకొండపల్లి లో జరిగిన మాజీ ఎంపీటీసీ చిలకల సీతారావమ్మ-రాములు కుమారుడు వివాహం కు ..హజరైయ్యారు. నూతన వధువరులను ఆశ్వీరదించారు. ఈ సందర్భంగా అక్కడ పలువురు ను ఆప్యాయంగా పలకరించారు. పలువురు వృద్ధులను కలిసి హవ్వా బాగున్నావా అంటూ దగ్గరకు వెళ్లి పలకరించటంతో వారు సంతోషం ను వ్యక్తం చేశారు. ఆరోగ్య, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, గుండ్రా బ్రహ్మం, మార్తి కోటి, కడియాల నరేష్, లక్కం ఏడుకొండలు, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, కొమ్మినేని విజయబాబు, చిట్టేంశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## బోనమెత్తిన పల్లెలు...!

**నేలకొండపల్లి, మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం బోనమెత్తారు. మండల కేంద్రంలో ముదిరాజుల ఆధ్వర్యంలో వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్దమ్మ తల్లి, పాండవుల మరియు ముత్యాలమ్మ అమ్మవారికి బోనాల పండుగ ను ఘనంగా నిర్వహించారు. ఆటా, పాటలతో సందడి చేశారు. అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. మండలం లోని రాజేశ్వరపురం, నాచేపల్లి, నేలకొండపల్లి, పైనంపల్లి, బోదులబండ తదితర గ్రామాలలో బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. బంధువులు, కుటుంబ సభ్యులతో ప్రతీ గ్రామంలో జనసందోహంతో జాతరను తలపించే విధంగా బోనాల పండుగ ను చేశారు.





## కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా అధ్యక్షుడుగా లింగస్వామి

**నేలకొండపల్లి, ఆగస్టు 17 మహా:** కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా అధ్యక్షుడు గా తెల్లగొర్ల లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జిల్లా కమిటి సమావేశం లో నూతన కమిటి ని ఎన్నుకున్నారు. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన లింగస్వామి అధ్యక్షుడు గా, ఉపాధ్యాక్షులు గా కొమ్ము రామ, తమ్మిశెట్టి మమత, నంద్యాల వీరభద్రం, కోయ వెంకటనారాయణ, కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిలు గా వడ్డె జగన్, బీ.బొందయ్య, పి.వెంకటేశ్వర్లు, తేజావత్ శివాజీ, సహాయ కార్యదర్శులు గా షేక్ ప్రకృతి: వాసుదేవ్, తేజవాత్ బిక్షం, కార్యవర్గ సభ్యులు గా తేజావత్ బోడి, గోరంట్ల శ్రీను, మేకల వెంకటేశ్వర్లు, కె.వెంకటచారీ,తుమ్మలపల్లి అచ్చయ్య, గౌరవ సలహాదారులు గా కె.అంజయ్య, సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు గా చిలకబత్తిని వీరబాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన నూతన కమిటి సమావేశంలో పలు తీర్మానాలు ఏకగ్రీవంగా అమోదించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు లక్ష్మణాచారీ, పకీరమ్మ, సీతమ్మ, రామ్లాల్, ఈశ్వరమ్మ, వడ్డె రామారావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.



# బోనాలు మీకు.. బోగభాగ్యాలు మాకు



బోనాలు మీకు సమర్పిస్తాం.. బోగభాగ్యాలు మాకు ఇవ్వు తల్లీ..’అంటూ మొక్కులు చెల్లించుకున్నారు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీవాసులు. శ్రావణమాసం సందర్భంగా ఆదివారం ఎస్సీ కాలనీవాసులు గ్రామదేవత ముత్యాలమ్మకు బోనాల వేడుకలు నిర్వహించారు. ఇళ్ల నుంచి మహిళలు బోనాలు ఎత్తుకొని గ్రామ శివారు లోని ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్దకు డీజేలు, డప్పుచప్పుళ్లు, ఆటపాటలతో చేరుకున్నారు. దీంతో బోనాల వేడుకలు జాతరను తలపించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎస్సీ కాలనీ లోని ఇళ్లలో బంధుమిత్రులతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో గద్దల రామకృష్ణ సుంచు రామ్మూర్తి భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

అశ్వాపురం. మహా

# నాచేపల్లి-మంగాపురం రహదారిలో నిలిచిన ట్రాఫిక్



**నేలకొండపల్లి, ఆగస్టు 17 మహా:** మండలం లోని నాచేపల్లి–మంగాపురం గ్రామాల మధ్య రహదారి లో ఆదివారం ట్రాఫిక్ భారీగా నిలిచింది. నాచేపల్లి వద్ద రహదారి వరద కు కొట్టుకపోవటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. దీంతో వాహనాలు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండటంతో రహదారి కి ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. రహదారి వరద తాకిడికి కొట్టుకపోయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోక పోవటంతో రహదారి అధ్వానంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# సిపిఎం నాయకులు ముందస్తు అరెస్ట్

## అక్రమ అరెస్టును ఖండించిన కొండపల్లి శ్రీధర్



**జూలూరుపాడు, ఆగస్టు 17, (మహా):** ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకుంటామని ప్రకటించిన సిపిఎం పార్టీ నాయకులను జూలూరుపాడు పోలీసులు ఆదివారం ముందస్తుగా అరెస్టు చేశారు. దీనిపై స్పందించిన పార్టీ జిల్లా నాయకుడు కొండపల్లి శ్రీధర్ అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులకు కాకుండా, అనర్హులకు ఇండ్లు మంజూరు చేస్తున్నారని అన్న పాపానికి అరెస్టు చేపించడం సిగ్గుచేటు అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయితేనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామంటూ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకత్వం తీవ్రంగా ప్రచారం చెయ్యడం సరైనది కాదని, ఇండ్ల పేరుతో పార్టీ ఫిరాయింపులకు గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకత్వం పాల్పడుతుందని ఆయన అన్నారు. అర్హులందరికీ ఇల్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ అడిగిన పాపానికి మండల కార్యదర్శిని మండల నాయకత్వాన్ని అరెస్టు చేసి తన పర్యటన కొనసాగించడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో అర్హులతో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. అదే విధంగా మండల వ్యాప్తంగా గ్రామాలలో పారిశుధ్యం పనులు పడకేసి ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదని అసహనం వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్, పార్టీ మండల కమిటీ సభ్యులు బోడా భిమిత్ర, మాలోత్ రాములు, ఊర్ల వెంకటేశ్వర్లు, వలమల చంద్రావు, పార్టీ శాఖ కార్యదర్శి ఇల్లంకి సీతారాములు తదితరులు ఉన్నారు.

## నాగులవంచ రైల్వే స్టేషన్ పునఃప్రారంభం



**చింతకాని, మహా:** చింతకాని మండలం నాగులవంచ రైల్వే స్టేషన్ మళ్లీ ప్రారంభమైంది. ఆదివారం ఈ స్టేషన్‌ను రైల్వే శాఖ కమర్షియల్ అధికారులు తిరిగి ప్రారంభించారు. 70 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ రైల్వే స్టేషన్‌ను ఇటీవల ఆదాయం తక్కువగా ఉందన్న కారణంతో మూసివేసిన విషయం తెలిసిందే. దీనిపై స్థానికులు వారం రోజులుగా ఆందోళనలు చేపట్టారు. ప్రజల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తిరిగి స్టేషన్ ప్రారంభానికి ఆదేశాలు జారీ చేసింది. ఖమ్మం రైల్వే స్టేషన్ చీఫ్ బుకింగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసు టికెట్ కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సమీప గ్రామాల ప్రజలు స్టేషన్ పునఃప్రారంభాన్ని స్వాగతిస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## అసమానతలు లేని విద్యలో ప్రభుత్వాల వైఫల్యం



**ఖమ్మం, మహా:** స్వాతంత్ర్యం వచ్చిన 79 ఏళ్లకూ విద్యలో కుల, మత, ఆర్థిక అసమానతలు కొనసాగుతుండటంపై పి.డి.ఎస్.యు నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విద్యారంగ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు మద్దతు ఇస్తూ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు నిర్వీర్యం చేయడంలో పాలకులు పోటీ పడుతున్నారని ఆక్షేపించారు. పేద, బలహీన వర్గాల విద్యార్థులు చదువులో ముందుకు సాగేందుకు ఉద్దేశించిన స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లలో 8,600 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉండటం వల్ల వేలాది మంది విద్యార్థులు ఆర్థిక కష్టాల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన, అంతరాలు లేని సమాన విద్య అందించాలంటే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేసి, అందరికీ ఉచిత విద్య అందించాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి వ్యతిరేక విధానాలపై సంఘటితంగా ఉద్యమించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, ఎర్ర అఖిల్ కుమార్, నరేందర్, సహాయ కార్యదర్శులు ఎస్.సాయికుమార్, గణేష్, సురేష్, వెంకటేష్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, అంగిడి కుమార్, మునిగల శివ, అజయ్, నాగరాజు, గౌతం, అషూర్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోండి




**ఖమ్మం, మహా:** రాష్ట్రంలో అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల దెబ్బకు రైతాంగం తీవ్ర నష్టాలు చవిచూస్తోందని, వారిని ఆదుకోవటానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెచ్చెల రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఖమ్మం రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహాసభల ప్రచార సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూముందస్తు వర్షాలు కురవడంతో రైతులు ముందుగానే సాగు ప్రారంభించారని, కానీ వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో పంటలు నష్టపోయాయని విమర్శించారు. తరువాతి రోజుల్లో వర్షాభావం, ఆపై అతివృష్టి కారణంగా వరి, పత్తి, పెసర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. వరి నార్లు, పత్తి మొక్కలు నీటమునిగి నాశనం కాగా, పెసర చెట్ల మీదే మొలకలు వచ్చి రైతులు తీవ్ర ఆర్థిక నష్టానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను అంచనా వేసి తగిన పరిహారం చెల్లించేలా ప్రభుత్వం వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు మాలీదు నాగేశ్వరరావు, కోలేటి నాగేశ్వరరావు, బీరెల్లి లాజర్, బందెల వెంకయ్య, వేపాకుల శివలింగం, గోకినపల్లి లలిత, ఎస్.కే.లాల్మియా, తిమ్మిడి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి వద్ద నిలకడగా గోదావరి



**మహా భద్రాచలం:** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా భద్రాద్రి వద్ద గోదావరి 33.7 అడుగులకు పెరిగి ప్రవహిస్తుంది. ఆదివారం ఉదయం 6 గంటలకు 32.80 అడుగులు ఉన్న గోదావరి, మధ్యాహ్నం ఒంటి గంటకు 33.70 అడుగులకు పెరిగింది. ఒంటిగంట నుండి సాయంత్రం 6 గంటల వరకూ నిలకడగా ప్రవహించింది. కాగా భద్రాచలం నుండి 5,29,708 క్యూసెక్కుల వరదనీరు దిగువకు తరలి వెళ్ళింది. కాగా చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్ట్ కు భారీ గా వరదనీరు వచ్చి చేరడంతో 6 గేట్లు తెరిచి 8,651 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న గోదావరి లోకి వదిలారు

# ఏడు బావుల వద్ద మరో విషాదం



**వైరా, మహా:** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని ప్రసిద్ధ ఏడు బావుల జలపాతం వద్ద మళ్లీ ఒక హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఖమ్మం జిల్లా వైరా మండలం జెన్నారం గ్రామానికి చెందిన పామర్తి శ్రీను–లక్ష్మి దంపతుల రెండవ కుమారుడు ప్రేమ్ కుమార్ (23) స్నేహితులతో విహారయాత్రకు వచ్చి జలపాతంలో జారిపడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో ఆ కుటుంబంపై దుఃఖాంధకారం మళ్లీ కమ్ముకుంది. తొమ్మిది సంవత్సరాల క్రితం ఇదే కుటుంబంలో పెద్ద కుమారుడు వాగులో కొట్టుకుపోయి మృతి చెందగా, ఇప్పుడు రెండవ కుమారుడూ అదే విధంగా మరణించడం గ్రామాన్ని, బంధుమిత్రులను కన్నీటి మునిగిపోయేలా చేసింది. ఎస్ఐ రవికుమార్ వివరాల ప్రకారం, ప్రేమ్ కుమార్ తన మిత్రులతో కలిసి ఏడు బావుల జలపాతానికి వచ్చాడు. రాళ్లపై ఎక్కి ఫొటోలు దిగుతుండగా ఒక్కసారిగా జారి జలపాతం కిందికి పడి ఏడో బావిలో చిక్కుకున్నాడు. మిత్రులు కేకలు వేయగానే ఆయన నీటిలో కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అయితే అప్పటికే చీకటి ముసురుకోవడంతో గాలింపు చర్యలు ఫలించలేదు. ఆదివారం ఉదయం రెస్క్యూ బృందం మృతదేహాన్ని బయటకు తీశి ఇల్లందు ప్రభుత్వ దవాఖానకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తొమ్మిది ఏళ్ల క్రితం వాగులో పెద్ద కుమారుడిని కోల్పోయిన పామర్తి శ్రీను–లక్ష్మి దంపతులు ఇప్పుడు రెండో కుమారుడి మృతదేహాన్ని చూసి మానసికంగా కూలిపోయారు. వయసు పైబడ్డ ఈ దంపతులకు జీవితాంతం తోడుగా ఉండాల్సిన కుమారులు జలగండంలో బలైపోవడం వారి భవిష్యత్తును చీకటిలో ముంచింది. ఇంటి ముందర అంత్యక్రియలకు హాజరైన బంధువులు, గ్రామస్థులు తల్లిదండ్రుల బాధను చూసి కంటతడి పెట్టారు. ఏడుబావుల జలపాతం అందమైన పర్యాటక స్థలం అయినప్పటికీ, ప్రతి సంవత్సరం ప్రాణాలు బలవుతున్నాయి. భద్రతా చర్యలు లేని కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ జారే ప్రమాదముందో అక్కడ ఎటువంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రక్షణ వలయాలు లేకపోవడం వల్ల నిర్లక్ష్యంగా పర్యటకులు ప్రాణాలు కోల్పోతున్నారని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు జలపాతం వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ప్రాణరక్షక సిబ్బందిని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# ఈనాటి ఈ బంధం ఆనాటి అనుబంధం

**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరంలో ఆదివారం స్నేహబంధానికి అద్దం పట్టిన అద్భుతమైన క్షణాలు ఆవిష్కృతమయ్యాయి. సిటీ సెంట్రల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఒక వివాహ వేడుక కేవలం కుటుంబాల మధ్య జరిగే శుభకార్యం మాత్రమే కాకుండా, మిత్రత్వం అనే అమూల్యమైన బంధానికి సాక్ష్యంగా నిలిచింది. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన ఆత్మీయ మిత్రుడి కుమారుడి పెళ్లికి హాజరయ్యారు. సాధారణంగా పెద్దలు హాజరయ్యే పెళ్లిళ్లలో రాజకీయ వాతావరణం, మర్యాదల మధ్య చల్లని పంథా కనిపిస్తుంది. కానీ ఈ వేడుక వేదిక మాత్రం వేరుగా నిలిచింది. కారణయమంత్రిగారికి చిన్ననాటి స్నేహితుల సమాగమం. చిన్నప్పటి పాఠశాల రోజుల్లో కలసి చదివిన మిత్రులు, యౌవన దశలో కలసి గడిపిన ఆ క్షణాలు, కాస్త మసకబారినా, మనసుల్లో నిలిచిన అనుబంధాలు మళ్లీ ఒక్కసారిగా జ్ఞాపకాలుగా మారాయి. వేదికపై కలిసిన ఆ స్నేహితులు కేవలం ఒకరి చేతులు పట్టుకోవడమే కాకుండా, జీవితకాల బంధం ఎంత గాఢమో చూపించారు. రాజకీయ వాతావరణం, అధికార వ్యస్తతల మధ్య కూడా స్నేహాన్ని మరవని మానవీయత అక్కడి అతిథుల హృదయాలను తాకింది. “కాలం ఎంత మారినా, వయసు ఎంత పెరిగినా మనసుల్లో నాటుకుపోయిన స్నేహబంధం ఎప్పటికీ మాయమవదు” అన్న నమ్మకాన్ని ఈ వేడుక మరల నిరూపించింది. స్నేహితులతో ముచ్చటిస్తూ, నవ్వుతూ, ఆ క్షణాలను మంత్రిగారు ఆనందంగా ఆస్వాదించారు. కేవలం రాజకీయ నాయకుడిగా కాకుండా, స్నేహితుడిగా ఆయన ఉనికి ఆ వేదికను మరింత సంతోషభరితంగా మార్చింది. ఖమ్మం నగరం ఆదివారం ఒక పెళ్లి వేదిక రూపంలో పాత మిత్రబంధాల పునర్మిళనాన్ని చూసింది. ఆ వేదికపై స్నేహానికి లభించిన ప్రాధాన్యం చూసిన వారందరికీ ఒకే మాట గుర్తొచ్చింది. “అధికారాలు, కాలం, మార్పులు ఏవైనా నిజమైన స్నేహం మాత్రం శాశ్వతమే.”

# వర్షాలతో నేలవారిన పత్తి





**కారేపల్లి, మహా:** ఎడతెరిపి లేని వర్షాలతో రైతు అవస్థలు పాలవుతున్నాడు. రూ. వేలాది పెట్టుబడి పెట్టి సంరక్షించుకుంటున్న దశలో పంటలు వర్షాలకు నేల వారటంతో రైతు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళాడు. చీమలపాడు రేలకాలపల్లి మోట్ల గూడెం ప్రాంతాలలో వర్షాలతో వరదలు పడి పత్తి చేను కొట్టుకుపోయాయి కొన్ని చేలు ఇసుక మేటలు వేశాయి. పంట చేలు జలదిగ్బంధము కావడంతో వాటిని ఎలా సంరక్షించుకోవాలో తెలియని పరిస్థితి దాపురించింది. కారేపల్లి మండలంలో వాగులు అలుగులు పొంగి ప్రవహిస్తున్నాయి పేరేపల్లి నాగరాజు కట్టు బుగ్గ వాగు పొంగి పొర్లుతుండంతో పేరేపల్లి – గుంపెళ్లగూడెం గ్రామాల మధ్యగల కల్వర్టు పై నుండి నీరు ప్రవహిస్తుండడంతో ఆ దారి వెంట రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఖమ్మం నుండి మాదారం వెళ్ళు ఆర్టీసీ బస్సు పేరుపల్లి వరకు నడుస్తుంది. బుగ్గ వాగు పక్కనే పేరుపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉండడంతో ఆ కాలనీ జలదిగ్బంధం అయింది. అధికారులు ఆ కాలనీ సందర్శించి కాలనీవాసులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. డబల్ బెడ్ రూమ్ కాలనీ వెంట రక్షిత గోడ నిర్మాణం చేస్తామన్న ప్రజా ప్రతినిధుల హామీలు నీటి మూటలు గానే ఉన్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొడితల గూడెం పెద్ద చెరువు అలుగు పొంగి పోతుండడంతో లలితాపురం నుండి తొడితలగూడెం మార్గం వెంట రాకపోకలు నిలిచి పోయాయి.

# అంబరాన్ని అంటిన తీజ్ సంబరాలు

**నేలకొండపల్లి, ఆగస్టు 17 మహా:** మండలంలోని శంకరగిరి తండాలో ఆదివారం తీజ్ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బంజారా, లంబాడి సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగ సందర్భంగా అంబరాన్ని అంటేలా సంబురాలు చేశారు. మేళతాళాలతో, డప్పు, వాయిద్యాలతో వేడుక గా చేశారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకున్నా రు. ముగింపు సందర్భంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బానోతు వీరయ్య, బానోతు నాగేష్, తేజ వత్తు కోటయ్య, తేజావత్ భాష, తేజావత్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.





## లేళ్ళ గోపాలరెడ్డిని పరామర్శించిన వైరా ఎమ్మెల్యే

**జూలూరుపాడు, ఆగస్టు 17, (మహా):** ఇటీవల రెండు కాళ్లకు శాస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి పొందుతున్న నర్సాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లేళ్ళ గోపాలరెడ్డిని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లడి నరసింహారావు, మండల అధ్యక్షుడు మంగిలాల్ నాయక్, దుద్దుకూరి మధుసూదనరావు, ధరావత్ రాంబాబు, నున్న రంగారావు పాల్గొన్నారు.

## పెళ్లి ఇంటా విషాదం...



**కామేపల్లి, ఆగస్టు 17, మహా:** పచ్చని పెళ్లి పందిరి తో కలకలలాడిన పెళ్లి ఇంటా విషాదం చోటు చేసుకున్న సంఘటన మండల పరిధిలోని అబ్బాస్ పురం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అబ్బాస్ పురం గ్రామానికి చెందిన భానోత్ కళ్యాణి(40)మోహిలాల్ పెద్ద కుమార్తె(సింధు) వివాహం ఆదివారం జరిగింది. వివాహం అనంతరం తన కుమార్తె అత్తగారింటికి వెళుతుందని తల్లి బానోతు కళ్యాణి అలింగం చేసుకొని అప్పగింతలు చేస్తున్న తరుణంలో తల్లి ఒక్కసారిగా కుప్పకూలడంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు కళ్యాణిని ముచ్చర్ల గ్రామీణ వైద్యుల వద్దకు తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. దీంతో పెళ్లి ఇంటా విషాద ఛాయలు అలముకున్నాయి. గ్రామస్తులు కళ్యాణి మృతదేయాన్ని సందర్శించి కంటతడి పెట్టుకున్నారు.

## జవాన్ అనిల్ మృతికి దక్కని గౌరవం



కారేపల్లి, మహా: జమ్మూ కాశ్మీర్ దేశ సంరక్షణ లో భాగంగా ఎల్ఓసిలో విధులు నిర్వహిస్తున్న ఆర్మీ జవాన్ బానోత్ అనిల్ కుమార్ వీరమరణం పొందిన అతనికి రాష్ట్ర ప్రభుత్వం సరైన గౌరవం ఇవ్వటం లేదని గిరిజన నాయకులు అజ్మీర వీరన్న ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ అనిల్ కుమార్ భారత సైన్యంలోని 23మ మరాఠ లైట్ ఇన్ఫెంట్రీ (ఎంఎల్ఐ) బెటాలియన్ లో 13సంవత్సరాల నుండి దేశ సంరక్షణ నిర్విరామంగా సేవలు అందిస్తున్నాడన్నారు. జమ్ము కాశ్మీర్ లో గల శ్రీనగర్ ఎల్వోసీ (లైన్ అఫ్ కంట్రోల్ ) లో సేవలు అందిస్తున్న అనిల్ కుమార్ ఈ నెల 11న కుంబింగ్ నిర్వహిస్తున్న క్రమంలో అనిల్ కొండ పై నుండి కిలోమీటర్ లోతు గల లోయలో పడి పోవడంతో మృతి చెందినట్లు తెలిపారు. బోర్డర్ ఆపరేషన్ లో సైనికుడు ప్రాణాలు కోల్పోతే అ సైనికుడి డెడ్ బాడీ స్వరాష్ట్రానికి వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర గవర్నమెంట్ తరుపున రాష్ట్ర గవర్నర్ గాని, రాష్ట్ర ముఖ్యమంత్రి గాని వారు అందుబాటులో లేకపోతే మినిమం జిల్లా కలెక్టర్ లేదా ఓ క్యాబినెట్ మినిస్టర్ వచ్చి గౌరవ వందనం సమర్పించాలి. ఆ సైనికుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నీ విధాలా సహకారంగా ఉండాలి. ఆర్థికంగా, ఆ సైనికుడి కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ప్రభుత్వం స్థలం కేటాయించాలి. కానీ అనిల్ విషయం లో అవేమి జరగలేదని అజ్మీర వీరన్న ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాత్రమే హాజరై నారని అన్నారు ఆపరేషన్ సిందూర్ లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన అగ్నివీర్ మురళి నాయక్ ప్రాణాలు కోల్పోతే ఆ ప్రభుత్వం వారి కుటుంబానికి వెన్ను దన్ను గా ఉండి రూ. కోటి, రూపాయలు వారి కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ప్రభుత్వ స్థలం ఇవ్వటంతో పాటు మురళి నాయక్ విగ్రహం సైతం నెలకొల్పడం జరిగిందన్నారు.

# పోలవరం బ్యాక్ వాటర్‌తో భద్రాద్రికి ముప్పు




**మహా భద్రాచలం:** పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ తో భద్రాచల పట్టణమే కాక పరిసర గ్రామాలకు ముప్పు మరింత పెరిగిందని సిపిఎం రాజ్యసభ ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిటాస్ తెలిపారు. రెండు రోజులు పోలవరం ముంపు ప్రాంతాలలో పర్యటించేందుకు భద్రాచలం వచ్చిన ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ,గోదావరి వరదలు ప్రతి ఏటా భద్రాచల పట్టణాన్ని ముంచెత్తుతున్నాయని పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అయితే వరదల తీవ్రత పెరగనుందని ఆందోళన వ్యక్తం చేశారు. పోలవరం వల్ల ఉత్పన్నమయ్యే బ్యాక్ వాటర్ ముంపు పట్టణ అభివృద్ధికి అడ్డంకి మాత్రమే కాకుండా ప్రజల ప్రాణాలకు ముప్పు అని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ సమస్యను కేంద్రం అత్యవసరంగా పరిగణించి నివారణ చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో భద్రాచలానికి తీవ్ర నష్టం సంభవిస్తుందని ఆయన అన్నారు. చారిత్రిక నేపథ్యం గల భద్రాచలం శ్రీరాముని దేవాలయం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షత విడాలని అన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్ట్‌గా కేంద్రం స్వయంగా గుర్తించినందున దాని ప్రభావం వల్ల కలిగే ప్రతి సమస్యకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బ్రిటాస్ డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్ట్ వల్ల ముంపు ప్రాంతాలు పెరుగుతున్నాయి కాని పునరావాసం ఇంకా పూర్తికాలేదని తెలిపారు.కేంద్రం ఆంధ్ర, తెలంగాణా ప్రభుత్వాలను సమన్వయం చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. భద్రాచలానికి అత్యంత సమీపంలో ఉన్న ఐదు గ్రామపంచాయతీలు ఆంధ్రలో ఉండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బ్రిటాస్ అన్నారు. రోజువారీ పనులు విద్య, వైద్యం, రవాణా వంటి అంశాల కోసం ఈ గ్రామాల ప్రజలు భద్రాచలంపైనే ఆధారపడుతున్నప్పటికీ పరిపాలనా పరంగా వెనుకబడి పోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ గ్రామాల విలీనం ద్వారా అభివృద్ధితో పాటు, ప్రభుత్వ పథకాలు చేరుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణలో కలిపేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు బొల్లోజు అయోధ్యకు మంత్రి పొంగులేటి నివాళి

**మణుగూరు, మహా:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య కుటుంబాన్ని ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరామర్శించారు. మణుగూరు మండలంలోని రామానుజవరం గ్రామానికి వెళ్లిన మంత్రి పొంగులేటి అయోధ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి దుఃఖంలో తాను, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. “ప్రజా హక్కుల కోసం ఎప్పుడూ అణగారని ధైర్యం చూపిన కమ్యూనిస్టు యోధుడు అయోధ్య. ఆయన పేరు వామపక్ష ఉద్యమ చరిత్రలో శాశ్వతంగా నిలుస్తుంది. ఆయన మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు” అని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కూడా కుటుంబాన్ని పరామర్శించారు. అయోధ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి, సీపీఐ నాయకత్వానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

